17

సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

మంగళవారం,18 జూన్ 2024




# ప్రజల ఆకాంక్షల కోసం తొలి రోజు నుంచే సిఎం కృషి

## మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యేలు వసంత కృష్ణ ప్రసాద్, చింతమనేని ప్రభాకర్





**పెదవేగి,మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి గా పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేసి, ఎన్డీఏ ప్రభుత్వం కొలువు తీరాకరాష్ట్రంలోప్రజలంతాఒక పండగ వాతావరణం లా భావించి, సంతోషంగా ఉన్నారని రాష్ట్ర గృహ నిర్మాణం , సమాచార శాఖల మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.రాష్ట్రంలో పునర్వైభవం తీసుకురావటం కేవలం చంద్రబాబు నాయుడు కే సాధ్యం అని మంత్రి పార్థసారథి, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పేర్కొన్నారు.దుగ్గిరాలలోని దెందులూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఉదయం ఆత్మీయ కలయిక జరిగింది. వారికి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పుష్పగుచ్ఛాలు అందించి, దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందిన చింతమనేని ప్రభాకర్ ను మంత్రి, పార్థ సారథి, ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మంత్రి పోలవరం లో జరగనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనకు బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీల అధ్యక్షులు బొప్పన సుధా, లావేటి శ్రీనివాస్, మాగంటి మిల్లు బాబు, నంబూరి నాగరాజు, సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ, ఉప్పలపాటి రాం ప్రసాద్, మోతుకూరి నాని, మాజీ పీ.పీ. మాగంటి ప్రభాకర్ సహా పలువురు నాయకులు పాల్గొన్నారు.





# పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు పరిశీలించిన సీఎం

**పోలవరం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం పోలవరం ప్రాజెక్ట్ పనులలో ప్రతీ విభాగంలోని పనుల ప్రగతిని పరిశీలించారు. ముందుగా స్పిల్‌వే బ్లాక్ 26 వద్ద పనుల ప్రగతిపై అక్కడ అధికారులు ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ పరిశీలించి పనుల ప్రగతిని ఇంజనీరింగ్ అధికారులనుఅడిగి తెలుసుకున్నారు.అనంతరం గైడ్‌బండ్,గాప్-3,యుఎస్‌సిడి., గాప్ -1,గాప్ -2,డిఎస్.ఈ.డి., వద్ద చేపట్టిన పనులను ఇంజనీరింగ్ అధికారు లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పవర్ హౌస్ డౌన్ స్ట్రీమ్, అప్ స్ట్రీమ్ లలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఒకొక్క విభాగం వద్ద 10 నుండి15 నిముషాల వరకు సమయంను కేటాయించుకుని, అక్కడ పనుల ప్రగతి, చేపట్టనున్న పనులను గురించి సవివరంగా ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ముఖ్యమంత్రి వెంట ఇరిగేషన్‌శాఖా మంత్రి డా.నిమ్మల రామానాయుడు, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ పుట్ట మహేష్ యాదవ్ ,శాసనసభ్యులు చిర్రి బాలరాజు,బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్, ఆరిమిల్లి రాధాకృష్ణ, సొంగా రోషన్ కుమార్,ఇరిగేషన్‌శాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి శశిభూషణ్ కుమార్,చీఫ్ ఇంజనీర్ ఏం.వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్‌వె.ప్రసన్నవెంకటేష్,ఎస్పీడి.మేరీ ప్రశాంతి ,జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, ఆర్డీఓ అద్దయ్య ,ప్రభృతులు పాల్గొన్నారు.



# నేడు కేంద్ర మంత్రిగా వర్మ భాద్యతలు

**ముహూర్తం ఖరారు**
**- ఉదయం11:11 నిమిషాలు**



**భీమవరం, మేజర్‌న్యూస్ :**సార్వత్రిక ఎన్నికల్లో నరసాపురం లోక్ సభ నుంచి ఘన విజయం సాధించి తొలి విజయంతోనే కేంద్ర సహాయ మంత్రి పదవిని అందుకున్న భూపతిరాజు శ్రీనివాసవర్మపదవీ భాద్యతలు స్వీకరించనున్నారు. అందుకు ముహూర్తం ఖరారు అయ్యింది.ఈ నెల 18వ తేదీ మంగళవారంఉదయం11గంటల11 నిముషాలకు భూపతిరాజు శ్రీనివాసవర్మ కేంద్రభారీపరిశ్రమల శాఖ,ఉక్కు శాఖ సహాయ మంత్రిగా భాద్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు భీమవరంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పారిశ్రామికంగా రాష్ట్రం ప్రగతి పథంలో పయనించేందుకు కృషి చేస్తానని శ్రీనివాస వర్మ తెలిపారు. గత రాష్ట్ర ప్రభుత్వంలో పారిశ్రామిక అభివృద్ధి జరగలేదని తెలిపారు. ఒక్క పరిశ్రమ స్థాపన కూడా జరగలేదని, ఉన్నవి ఇతర రాష్ట్రాలకు మరాలిపోయాయని అన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు తో చర్చించడం జరిగిందన్నారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. పరిశ్రమలు స్థాపనకు సంబందించిన అనుమతులు సులభతరం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

భూములు కేటాయింపులో ఆలస్యం లేకుండా ప్రభుత్వ పరంగా ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు.ఎన్డీయే ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పారిశ్రామిక అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఇందుకు ఢిల్లీ స్థాయిలో తన వంతు కృషి ఉంటుందని తెలిపారు. తనపై నమ్మకంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కీలక శాఖల భాద్యతలు అప్పగించారని తెలిపారు.అందుకు అనుగుణంగా ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా భాద్యతలు నిర్వర్తిస్తానని శ్రీనివాస వర్మ తెలిపారు.నరసాపురం లోక్ సభ నుంచి ప్రజలు ఘన విజయం అందించారన్నారు. జిల్లా అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు.

# సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే బొలిశెట్టి స్వాగతం

**తాడేపల్లిగూడెం/పోలవరం,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రయత్నం సఫలంకానుందని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం పోలవరం ప్రాజెక్టు సందర్శనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఆయన స్వాగతం పలికారు. గత ప్రభుత్వంలో నిర్వీర్యమైన ప్రాజెక్టులోని అన్ని అంశాలను గుర్తించి ప్రాజెక్టు ప్రారంభిస్తామని ఆయన అన్నారు.



## సీఎం చంద్రబాబుకు జిల్లా కలెక్టర్, జెసి స్వాగతం






**పోలవరం,మేజర్‌న్యూస్ :**ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా జరిపిన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఏలూరు జిల్లా పర్యటనకు సీఎం చంద్రబాబు విచ్చేశారు.

పోలవరం ప్రాజెక్ట్ పనులు పరిశీలన నిమిత్తం సోమవారం పోలవరం విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్‌పుష్పగుచ్ఛాన్ని అందించి స్వాగతం పలికారు.అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకిపుష్పగుచ్ఛాన్ని అందించి స్వాగతం పలికారు.

## త్యాగనిరతికి బక్రీద్ పండుగ నిదర్శనయ ఎమ్మెల్యే నాయకర్



**నరసాపురం,మేజర్‌న్యూస్ :**ముస్లిం సోదరులు ఎంతో ఘనంగా జరుపుకునే బక్రీద్ పండుగా ప్రార్థనలు సోమవారం పట్టణంలో మిషన్ హై స్కూల్ రోడ్డులోని ఈద్గాలో నిర్వహించారు. ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ కు ముస్లిం సోదరులు స్వాగతం పలికారు. ఈద్గా లో ఏర్పాటు చేసిన నమాజు లో నాయకర్ పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ధార్మికో ఉపన్యాసం చేశారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండుగను జరుపుకుంటున్నారన్నారు. త్యాగ నిరతికి బక్రీద్ పండుగ నిదర్శనమని అన్నారు. ధనిక, పేద అన్న తారతమ్యం లేకుండా రాగద్వేషాలకు అతీతంగా మైనారిటీలందరూ భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దాన గుణం, సేవాగుణం అలవర్చుకోవాలని చెప్పారు.

పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ, బంధుమిత్రులతో సంతోషంగా గడిపారు.ఈ కార్యక్రమం లో షేక్ బులి మస్తాన్, ముస్లిం పెద్దలు, నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు, విరమహిళలు పాల్గొన్నారు

## పుస్తకాలు,పెన్నులు ఇస్తే మంచిది

### ఎంఎల్ఏ బడేటి చంటి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** తనకు పూలదండలు, బోకేలు,శాలువాలు తేవద్దని,ఆ డబ్బుతో నోటుపుస్తకాలు, పెన్నులు తేవాలని ఏలూరు శాసనస భ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) చెప్పారు.భారీ మెజారిటీతో విజయం సాధించిన చంటి ని కేంద్ర ప్రభుత్వ పారిశ్రామిక మండలి మాజీ సభ్యులు పులి శ్రీరాములు,జనసేన నాయకులు వాసారాజుకలసిశుభాకాంక్షలుతెలిపారు.ఈ సందర్భం గా చంటి మాట్లాడుతూ నోటుపుస్తకాలు ,పెన్నుల ఎతెస్తే వాటిని స్కూలు విద్యార్థులకు అందచేస్తానన్నారు.

# పోలవరం పూర్తికి నాలుగు సంవత్సరాలు








**డయాఫ్రమ్ వాల్‌కు సమాంతర వాల్ నిర్మాణానికి రూ.996 కోట్లు**
**అధికారులు వెల్లడించారని సీఎం వ్యాఖ్య ..ప్రజల జీవనాడిని సర్వ నాశనం చేసిన జగన్ ప్రభుత్వం**
**క్షేత్రస్థాయి తొలి పర్యటనలో సీఎం చంద్రబాబు వెల్లడి**

**పోలవరం/ఏలూరు, సూర్యబ్యూరో :** పోలవరం తెలుగు ప్రజల జీవనాడి అని అటువంటి బహుళార్థసాధక ప్రాజెక్ట్ ను గత ప్రభుత్వం సర్వ నాశనం చేసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.పోలవరం ప్రాజెక్ట్ సైట్ ప్రాంతంలో ప్రాజెక్ట్ నిర్మాణ పనులను సహచర మంత్రులు ఇంజనీరింగ్ అధికారులతో సోమవారం ముఖ్యమంత్రి పరిశీలించారు.అనంతరం అధికారులతో సమీక్షించిన అనంతరం మీడియా ప్రతినిధుల సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ చైనా లోని త్రీ గోర్జెస్ కన్నా ఎంతో గొప్పదని, త్రి గోర్జెస్ కన్నా అధిక స్థాయిలో నీటి విడుదల సామర్థ్యం గల ప్రాజెక్టన్నారు. 194 టిఎంసిల నీటి నిల్వ సామర్థ్యం,320టిఎంసిలవరకువరదనీటిని వినియోగించుకోగలిగిన అవకాశం ఉన్న ప్రాజెక్ట్ పోలవరం ప్రాజెక్ట్ అన్నారు.తాను నదుల అనుసంధానికి శ్రీకారం చుట్టి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు పోలవరం ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేశానన్నారు. పోలవరం ప్రాజెక్టుపై 100కి పైగా సమీక్షలు, 31 సార్లు క్షేత్రస్థాయిలో ప్రాజెక్ట్ పనులను పరిశీలించామని, పోలవరం ప్రాజెక్ట్‌తో తనకు అంత అనుబంధం ఉందన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి అయితే రాష్ట్రంలో ఎక్కడా కరువు కనపడదన్నారు. తమ ప్రభుత్వం ప్రాజెక్ట్ నిర్మాణానికి 13 వేల 683 కోట్ల రూపాయలు ఖర్చుచేసి,72 శాతానికి పైగా పూర్తి చేశామన్నారు.అదే వేగంతో పనులు పూర్తి చేసి ఉంటె 2020 చివరి నాటికే పోలవరం ప్రాజెక్ట్ పూర్తి అయ్యి ఉండేదన్నారు. గత ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ విధానంలో ప్రాజెక్ట్ నిర్మాణాన్ని ఆపివేసిందన్నారు.గత ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్‌కి 7100 కోట్లకు కేటాయింపులు తగ్గించి, అదికూడాకాంట్రాక్టర్లకుఅడ్వాన్స్‌లుగా చెల్లించారనన్నారు.తమ హయాంలో 446 కోట్ల రూపాయలతో డయాఫ్రమ్ వాల్ నిర్మించామని ,గత ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాంట్రాక్టర్ పనులు పూర్తి చేయనీయకుండాకాంట్రాక్టర్‌ను మార్చడం,అప్పటివరకు పనిచేసిన ఇంజనీరింగ్ సిబ్బందిని అందరినీ మార్చివేసానన్నారు.

కాంట్రాక్టర్‌ను మార్చవద్దని, ఇంజనీరింగ్ అధికారులను మార్చవద్దని కేంద్ర జలసంఘం అధికారులు చెప్పినప్పటికీ గత ప్రభుత్వం మార్చిందన్నారు. 2019, 2020 లో వచ్చిన అధిక వర్షాల కారణంగా డయాఫ్రమ్ వాల్ 4 చోట్ల దెబ్బతిన్నదని, డయాఫ్రమ్ వాల్ మరమ్మతుకు 447 కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని, అయినప్పటికీ పూర్తిగా మరమత్తు అవుతుందని నమ్మకం లేదని, డయాఫ్రమ్ వాల్ సమాంతరంగా కొత్తగా నిర్మించేందుకు 996 కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని అధికారులు తెలియజేస్తున్నారన్నారు. ఇందుకోసం 4 సీజన్లు అనగా 4 సంవత్సరాల సమయం పడుతుందని అధికారులు తెలియజేస్తురన్నారు. వేల కోట్లాది రూపాయల ప్రజా దానం వృధా చేశారన్నారు. ఇలా గత ప్రభుత్వం చేసిన అనేక తప్పిదాలు పోలవరం ప్రాజెక్ట్ పాలిట శాపాలుగా మారాయన్నారు. రాజకీయాలకు పనికిరాని వ్యక్తి రాష్ట్రాన్ని పాలించడం, రాష్ట్రానికి ఎలా శాపంగా మారుతాడో నన్నది గత ముఖ్యమంత్రి ఒక ఉదాహరణగా మిగులుతాడన్నారు.ఇన్ని క్షమించరాని తప్పిదాలు చేసిన గత ప్రభుత్వంపైఏంచర్యలుతీసుకోవాలన్నదిప్రజలు తెలియజేయాలన్నారు.పోలవరం ప్రాజెక్ట్ పనులను ఎంత సంక్లిష్టం చేయాలో అంతా చేసి ప్రాజెక్ట్‌ను పనికిరాకుండా చేశారన్నారు.

ఇది క్షమించరాని నేరమన్నారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర మంత్రులు డా. నిమ్మల రామానాయుడు, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ పుట్ట మహేష్ యాదవ్ , శాసనసభ్యులు చిర్రి బాలరాజు, బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్, ఆరిమిల్లి రాధాకృష్ణ, సొంగా రోషన్ కుమార్, పితాని సత్యనారాయణ, జ్యోతుల నెహ్రూ, వసంత కృష్ణ ప్రసాద్, నిమ్మకాయల చినరాజప్ప ,ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఇరిగేషన్ శాఖ సలహాదారు ఏం. వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి,ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సూర్యతేజ, ప్రభృతులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం పర్యటన దృశ్యమాలిక


























సూర్య
www.suryaa.com
పశ్చిమ గోదావరి
మంగళవారం
18 జూన్ 2024
2

# బక్రీద్ సందర్భంగా నమాజులో పాల్గొన్న పెదబాబు

ఏలూరు, మేజర్ న్యూస్ : బక్రీద్ పండుగ సందర్భంగా స్థానిక పడమర వీధి పాలతూము సెంటర్లో ఉన్న మసీదులో నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యులు ఎం ఆర్ పెదబాబు నమాజ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర ప్రజలందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. మసీదు సభ్యులను ఉద్దేశించి పెదబాబు మాట్లాడుతూ నగరంలోని పలు మసీదుల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. పాలతూము సెంటర్ మసీదుకు మెయిన్ బజార్‌లో ఉన్న షాపు శిధిల అవస్థలో ఉందని, ఆ షాపును పునర్మించడానికి తను సహకరిస్తానని అన్నారు. అలాగే నగరంలోని కబరస్థాన్లు అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు మసీదు పెద్దలు, సభ్యులు ఎస్ ఎం ఆర్ పెదబాబునీ అభినందించారు.



# ఆచంట ఎమ్మెల్యే పితాని మంత్రి పదవికి తగిన వ్యక్తి

పెనుగొండ,మేజర్‌న్యూస్:కూటమి అధికారంలోకి రావడానికి బీసీల రథసారథి, ఆచంటనియోజకవర్గ శాసనసభ్యులు పితాని సత్యనారాయణ కృషి ఎంతో అమోఘం అని అలాంటి వ్యక్తికి మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని ఆచంట నియోజకవర్గం సోమరాజు చెరువు సర్పంచ్ దంపనబోయిన రూపవతి హరిబాబు సూర్యతో అన్నారు.తెలుగుదేశం పార్టీ పటిష్టతకు అహర్నిశలు కృషి చేసిన తెలుగుదేశం పార్టీ పోలిటి బ్యూరో సభ్యులు,ఎమ్మెల్యే పితాని సత్యనారాయణకు కూటమిలో మంత్రి పదవి దక్కక పోవడం బాధాకరమన్నారు. పితానికి మంత్రి పదవి ఇవ్వకపోవడంతో నాయకులు, కార్యకర్తలు, అభిమానుల్లో నిరుత్సాహం ఏర్పడిందన్నారు



# పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి






రాష్ట్ర మహాసభల్లో రైతుకూలీసంఘం

(ఆం.ప్ర)రాష్ట్ర అధ్యక్షురాలు సింహాద్రి ఝాన్సీ డిమాండ్ .

ఏలూరు, మేజర్‌న్యూస్: గత 3రోజుల నుండి ఏలూరులో జరుగుతున్న రైతుకూలీసంఘం(ఆం.ప్ర) రాష్ట్ర మహాసభలలో చివరి రోజు సోమవారం ప్రతినిధులసభజరిగింది.ఈ సభలోరాష్ట్ర అధ్యక్షురాలు సింహాద్రి ఝాన్సీ మాట్లాడుతూ పోలవరంప్రాజెక్టు నిర్మాణం ప్రారంభమై 2 దశాబ్దాలు గడిచినప్పటికీ, ప్రాజెక్టులో సర్వస్వం కోల్పోయిన లక్షలాది మంది గిరిజన, గిరిజనేతర, పేదప్రజలకు నేటికీ న్యాయం జరగలేదు. పునరావాస కాలనీల్లో నిర్వాసితులు జీవనోపాధిని కోల్పోయి,వలస కూలీలుగాదుర్భరపరిస్థితుల్లో బ్రతుకుతున్నారు. కావున తక్షణమే మొదటి ప్రాధాన్యతగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వాసితులకు ఆర్‌ఆర్ ప్యాకేజీ చెల్లించాలనిఅన్నారు. 'పునరావాసం నిర్వాసితులకు భిక్ష కాదని,అది ప్రజాస్వామిక హక్కు' అని,దానిని సాధించుకోవడానికి గిరిజన, రైతుకూలీ ప్రజలంతా ఐక్యంగాపోరాడాలన్నారు."ఇంకా ఈసభలో ఏఐకెఎంకెఎస్ జాతీయ నాయకులు శంభుమహతో (జారండ్), గుణాలన్(తమిళనాడు) మాట్లాడారు.సోదర ప్రజా సంఘాల నాయకులు ఏఐఎఫ్టియూ (న్యూ) రాష్ట్ర అధ్యక్షులు గణేష్ పండా, స్త్రీ విముక్తి సంఘటన రాష్ట్ర కార్యదర్శి ఎం.లక్ష్మీ, జనసాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.అరుణ,నవ యువసమాఖ్య రాష్ట్ర నాయకులు ఎస్.భాస్కర్, పిడిఎస్ఓ రాష్ట్ర కోశాధికారి ఎల్.భానులు సందేశాలిచ్చారు.ఇంకా ఇతర ప్రజా సమస్యలపై20తీర్మానాలనుఆమోదించింది. మహాసభలో అధ్యక్షులుగా సింహాద్రి ఝాన్సీ,కార్యదర్శిగా డి.వర్మతో కూడిన 24 మందితో రాష్ట్ర కమిటీ ఎన్నికైంది.

# వేరు వేరు పథకాలకు విరాళాలు





ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్: చిన్న వెంకన్న ఆలయ విమాన గోపురం స్వర్ణమయ పథకానికి హైదరాబాద్ వాస్తవ్యులు కాకులపాటి సుధీర్ శ్రీమతి కనకవల్లి దంపతులు 4 లక్షల 13 వేల రూపాయలు విరాళ ఐసిఐసిఐ బ్యాంక్ చెక్కును అందజేశారు. అలాగే ఏలూరు నగరానికి చెందిన పేర్ని వీర వెంకటేష్ నిత్య అన్నదాన పథకానికి 1లక్ష11వేల116 రూపాయలు విరాళాన్ని అందించారు. దాతకు దేవాలయ ఈవో వేంద్ర త్రినాధరావు, ఏఈఓ మెట్టుపల్లి దుర్గారావు పథకాలకు పత్రాలను అందించి ప్రత్యేక దర్శన ఏర్పాట్లను చేసి అభినందించారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ



అగిరిపల్లి, మేజర్ న్యూస్:మండల కేంద్రమైన అగిరిపల్లి ఈద్గా, మండల పరిధి శోభనపుర ,ఈదర,నెక్కలం గొల్లగూడెం, సురవరం,గ్రామాల్లో సోమవారం ముస్లిం సోదరులు ఘనంగా బక్రీద్ నమాజు నిర్వహించారు.మండల కేద్రమైన అగిరిపల్లి ఈద్ గాలో మక్కా మస్జీద్ గురువు ముక్రమ్, జామియా మస్జీద్లో గురువు అబ్దుల్ కలాం ఆధ్వర్యంలో బక్రీద్ నమాజ్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ(ఖుబ్ద) త్యాగం, సహనం ఈ పండుగ ఇచ్చే మంచి సందేశాలు,దైవప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ,బక్రీద్ నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. భక్తిభావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన,ఈ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ పండుగ సోదరాభావం, ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అల్లా ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడు ఉండాలని ఆకాక్షించారు.నమాజ్ అనంతరం భక్తిశ్రద్ధలతో ఒకరిని,ఒకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ, కరచాలనంచేసుకున్నారు.ఈ కార్యక్రమంను జామియా మస్జీద్ కమిటీ అధ్యక్షులుషేక్ చాన్ బాషా, గ్రామంలోని ముస్లిం సోదరులు పెద్దలు, యువకులు, పిల్లలు అందరు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా బక్రీద్ పర్వదినం



భీమడోలు, మేజర్ న్యూస్: బక్రీద్‌ను త్యాగానికి ప్రతీకగా భీమడోలు మహమ్మదీయ మసీదు కమిటీ చైర్మన్ షేక్ హసేన అభివర్ణించారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో బక్రీద్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. భీమడోలు మసీదులో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలను మసీదు కమిటీ చైర్మన్ పర్యవేక్షించారు. ఇదేవిధంగా గుండుగొలను, పాతూరు, గండి వారి గూడెం, పొలసానిపల్లి, అంబరుపేట, పూళ్ళ గ్రామాలలోని మసీదుల్లో నిర్వహించిన కార్యక్రమాలతో వందలాదిగా ముస్లింలు హాజరయ్యారు. ప్రత్యేక ప్రార్ధనలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వారిని అభినందించారు.

# శ్రీ సాయి హెల్పింగ్ హాండ్స్ సహాయం అభినందనీయం

భీమడోలు, మేజర్ న్యూస్ : భీమడోలు సమీపంలోని మత్తే వారి గూడెం ఆవాస ప్రాంతానికి చెందిన పంతగాని రవితేజ ప్రస్తుతం ఉపాధి హామీకూలీగా పని చేస్తున్నారు. ఈయన ఇటీవల నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్షల్లో 920 మార్కులను సాధించారు. జెఇఇ మెయిన్స్ లో జాతీయ స్థాయిలో మంచి ర్యాంకు సాధించారు. చదువుపై ఆసక్తి ఉన్నప్పటికీ పరిస్థితులు అనుకూలించని కారణంగా కుటుంబ పోషణ కోసం ఉపాధి కూలీగా మారారు. దళిత సామాజిక తరగతికి చెందిన రవితేజ తండ్రి రామకృష్ణ గుండె సంబంధిత వ్యాధితో ఇబ్బంది పడుతూ పనిచేసే పరిస్థితుల్లో లేరు. ఇతని తల్లి మానసిక వ్యాధితో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగుండని కారణంగా రవితేజ కుటుంబ పోషణ కోసం ఉపాధి కూలీగా మారారు. ఈ విషయం సేవా దృక్పథంతో భీమడోలు ,ఏలూరు పరిసర ప్రాంతాల లోని ప్రభుత్వ ఉపాధ్యాయులు సభ్యులుగా గల శ్రీ సాయి హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ దృష్టికి వచ్చింది. ప్రతి నెల సంస్థ సభ్యులు అందజేసే విరాళాలతో ప్రతి నెల వారి పరిధిలోని పేద విద్యార్థులను ఆదుకోవడం, కుటుంబ పోషణ ఇబ్బందిగా ఉంటే ఆ కుటుంబానికి సహాయపడుతున్న శ్రీ సాయి హెల్పింగ్ హాండ్స్ సంస్థ రవితేజను ఆదుకునేందుకు ముందుకు వచ్చింది. సోమవారం సంస్థ కార్యవర్గ సభ్యులు సిహెచ్ శ్రీధర్, డికెఎస్ ఎస్ ప్రకాష్, ఉమామహేశ్వరరావు, జి మోహన్, ఇ.శ్రీనివాస్, జి శ్రీనివాస్ మత్తే వారిగూడెంలోని రవితేజ ఇంటికి వచ్చారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రవితేజ తన ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసినందుకు అవసరమైన సహాయాన్ని అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు త్వరలో నిర్వహించనున్న జెఇఇ మెయిన్స్ కౌన్సిలింగ్ కు హాజరయ్యేందుకు రవితేజకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గొల్లగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శనివారపు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లకు చెందిన ప్రధానోపాధ్యాయులు పయ్యావుల సాయిబాబా, జి ప్రకాశరావు చేతుల మీదుగా అందజేశారు. రవితేజ ఇంజనీరింగ్ పూర్తి చేసేంతవరకు అవసరమైన ఆర్థిక సహాయంతో పాటు ఇతర సహాయాలను అందజేస్తామని తెలిపారు. ప్రతిభగల పేద విద్యార్థులు తమ చదువును కొనసాగించేందుకు సహాయం అందజేస్తున్న స్వచ్ఛంద సంస్థ శ్రీ సాయి హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులను పలువురు అభినందించారు.



# భీమవరం అభివృద్ధికి కలిసి పని చేద్దాం

## కేంద్ర మంత్రి వర్మను కలిసిన ఎమ్మెల్యే అంజిబాబు



భీమవరం, మేజర్ న్యూస్ : భీమవరం అభివృద్ధికి కలిసి పని చేద్దామని, ఎన్నికలకు ముందు.. తరువాత.. అప్పుడు .. ఇప్పుడు ..ఒకే తీరు ... అందరికీ అండగా ఉంటామని, పేదల పక్షపాతిగా కొనసాగుతామని భారీ పరిశ్రమలు ఉక్కు శాఖ కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) సోమవారం మర్యాద పూర్వకంగా కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మను కలిసి ఆప్యాయంగా మాట్లాడారు. గెలుపు మనపై మరింత బాధ్యతను పెంచిందని, సమిష్టి కృషితో అందరికీ సమన్యాయం చేద్దామని పిలుపునిచ్చారు. ప్రాధాన్యత క్రమంలో అన్ని సమస్యలనూ పరిష్కరిస్తామని అన్నారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఎన్నికలలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి చేసిన వాగ్దానాలు అమలు చేస్తామని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సహకరిస్తానని, మౌలిక సదుపాయాలు పెంపొందించేందుకు కృషి చేస్తామని అన్నారు.

# టిడిపి రాష్ట్ర అధ్యక్షులుగా 'పల్లా' నియామకం పట్ల హర్షం

ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:తెలుగుదేశంపార్టీరాష్ట్ర అధ్యక్షులుగా పల్లా శ్రీనివాస్ యాదవ్‌ను నియమించడం పట్ల ఏలూరు జిల్లా యాదవ సంఘం నాయకులు అభినందనలు తెలిపారు.ఇంతటి బాధ్యత యాదవులమీద పెట్టినందుకు రాష్ట్రంలో ఉన్న యాదవలంతా తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూరాకుల బుజ్జి, కాట్రు బాలు, ముమ్మిడి చింతయ్య, మాగంటి మురళి, ముమ్మిడి సత్యనారాయణ, పాల్గొన్నారు.

# ఫ్లెక్సీ వివాదం.. స్వల్ప ఉద్రిక్తత

## టీడీపీ నాయకుల ధర్నా

పెదవేగి, మేజర్‌న్యూస్ : ఫ్లెక్సీ వివాదం చిలికి చిలికి గాలివానగా మారి ధర్నా చేసేంతవరకు వెళ్ళింది. వివరాలు ఇలా ఉన్నాయి. పెదవేగి మండలం చక్రాయగూడెం పంచాయతీ సీతారామపురంలో ఏలూరు-జంగారెడ్డిగూడెం ప్రధాన రహదారి పక్కన ఎన్టీఆర్ విగ్రహం ఉంది. ఆ విగ్రహాన్ని మూసేస్తూ వైసీపీ నాయకులు సోమవారం మధ్యాహ్నం మాజీసీఎం జగన్, మాజీఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరిలతో కూడిన ఫ్లెక్సీని కట్టడానికి పూనుకున్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి ఎదురుగా కర్రలు పాతి, ఫ్లెక్సీని కడుతుండగా గమనించిన టీడీపీ నాయకులు అక్కడకు చేరుకుని, ఎన్టీఆర్ విగ్రహం ఎదురుగా వైసీపీకి చెందిన ఫ్లెక్సీ కట్టడానికి వీల్లేదని అడ్డుకున్నారు. ఈ సమయంలో టీడీపీ- వైసీపీ వర్గీయుల మధ్య వివాదం రేగింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, ఇరువర్గాలతో చర్చలు జరిపారు. ఎన్టీఆర్ విగ్రహం ఎదురుగా ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీని తొలగించారు. కాగా అక్కడే బస్టాప్ మీద జగన్, అబ్బయ్య చౌదరిలతో కూడిన ఫ్లెక్సీ ఉండడాన్ని గమనించిన టీడీపీ వర్గీయులు ఆ ఫ్లెక్సీని తొలగించాలని ప్రయత్నించారు. దీన్ని వైసీపీ శ్రేణులు అడ్డుకున్నాయి. అంతే కాక బస్టాప్ పై ఉన్న ఫ్లెక్సీని తొలిగిస్తే గ్రామంలో ఉన్న టీడీపీ ఫ్లెక్సీలు మొత్తం చించేస్తామని వైసీపీ శ్రేణులు పేర్కొన్నాయి. ఈ సమయంలో పెదవేగి ఎస్ఐ వి.రాజేంద్రప్రసాద్ జోక్యం చేసుకుని, బస్టాప్పై ఉన్న ఫ్లెక్సీని ఆర్టీసీ అధికారులతో చెప్పి తీయించే ఏర్పాటు చేస్తామని, అంతవరకు సంయమనం పాటించాలని టీడీపీ నేతలకు చెప్పారు. దీంతో ఇరువర్గాలు శాంతించాయి. కాగా బస్టాప్పై ఉన్న ఫ్లెక్సీని తొలగించక పోతే మేమే తొలగిస్తామని టీడీపీ నాయకులు దొరాజు శివరామరాజు, గొర్రెల సుధాకర్, నరేంద్ర, కొనకళ్ళ శివమణి, మాదు రవికుమార్, అన్నపనేని సురేష్, బలును లోకేశ్వర శ్రీనివాస్, నందికేశవ తదితరులు పేర్కొన్నారు.



# మండలంలో ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్: మండలంలోని మసీదులలో ముస్లిం సోదరులుబక్రీద్‌పండుగనుఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ముస్లిం సోదరులందరూ భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్ధనలు చేసి అనంతరం ఆత్మీయ ఆలింగనాలతో ఒకరికి ఒకరు బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలుపుకోన్నారు.ఈ సందర్భంగా పలువురు ముస్లిం సోదరులు మాట్లాడుతూ త్యాగానికి ప్రతీక బక్రీద్ పండగ అని తెలియజేశారు.

# పోలవరంలో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం







పోలవరం, మేజర్ న్యూస్ : ఏలూరు జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం ఉదయం 11. 45 ని.లకు పోలవరం ప్రాజెక్ట్ సైట్‌కు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు రాష్ట్ర మంత్రులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా రాష్ట్ర ఇరిగేషన్ శాఖామంత్రి డా. నిమ్మల రామానాయుడు ముఖ్యమంత్రికి పూలగుచ్ఛం అందించి ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారధి, కందుల దుర్గేష్, ఎంపీ పుట్ట మహేష్ యాదవ్,శాసనసభ్యులు చిర్రి బాలరాజు, బడేటి రాధాకృష్ణయ్య (చంటి),చింతమనేని ప్రభాకర్,ఆరిమిల్లి రాధాకృష్ణ, ప్రభృతులు ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛాలు అందించారు. ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి శశిభూషణ్ కుమార్,చీఫ్ఇంజనీర్ఎం. వెంకటేశ్వర రావు, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, ఎస్పీ డి. మేరీ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి ఆర్డీఓఅద్దయ్య,ప్రభృతులు పాల్గొన్నారు.

# బంజారా క్రాంతి అంతర్జాల మాస పత్రిక ఆవిష్కరణ



చింతలపూడి, మేజర్‌న్యూస్: బంజారా బజరంగీ భేరి సంఘం ఆధ్వర్యంలో బంజారా క్రాంతి అంతర్జాల మాస పత్రికను ధరావత్ బాబురావు నాయక్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారాల కథలు, పాటల సాహిత్యాన్ని, ధర్మాన్ని, జ్ఞానాన్ని తెలియజేస్తూ ప్రజలను చైతన్య పరచడానికి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వస్తున్న మొట్టమొదటి మాసపత్రిక బంజారా క్రాంతి అని అన్నారు. అంతరించిపోతున్న బంజారా భాషను, సాహిత్యాన్నిబ్రతికించడానికిఈపత్రిక కొంత వరకు ఉపయోగపడు తుందని అన్నారు. కవులు, విద్యావంతులు, మేధావులుఈపత్రికనుఆదరించి ప్రోత్సహించాలని కోరారుబంజారా క్రాంతిపత్రిక సంపాదకులు భూక్యానాగరాజునాయక్ మాట్లాడుతూ మరుగున పడిపోతున్న బంజారా సాహిత్యాన్ని, ధర్మాన్ని, జ్ఞానాన్ని భద్రపరిచి రేపటి తరానికి విలువైన సంపదగా ఇవ్వడానికి ఈ పత్రికను ఒక సాధనంగా ఉపయోగిస్తున్నామని అన్నారు.బంజారా బజరంగీ భేరి సంఘ జిల్లా నాయకులు ధరావత్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ బంజారా సాహిత్యం ప్రపంచంలోని పాఠకులందరికీ అందుబాటులో ఉండేలా తెలుగు, గోర్‌బోలి ద్విభాషల్లో అన్ని సామాజిక మాధ్యమాల్లో ఈపత్రికనుప్రచురించడం జరుగుతుందని అన్నారు.

# భీమడోలులో ప్రధాని, సీఎం చిత్రపటాలకు దివ్యాంగులు పాలాభిషేకం


భీమడోలు,మేజర్‌న్యూస్ : విభిన్న ప్రతిభావంతులైన వికలాంగులకు మూడువేల పింఛన్‌ను ఆరువేలకు పెంచిన సందర్భంగా భీమడోలులో ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంఆర్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణమాదిగ చిత్రపటాలకు దివ్యాంగులు పాలాభిషేకం చేసారు. సోమవారం భీమడోలు సంతమార్కెట్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వికలాంగుల హక్కుల పోరాట సమితి, ఎంఆర్‌పిఎస్ నాయకుల ఆధ్వర్యంలో మండలానికి చెందిన సుమారు ముప్పైమంది దివ్యాంగులు చంద్రబాబు,మోడీ,పవన్‌కళ్యాణ్, మందకృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి తమసంతోషం వ్యక్తం చేసారు. ఈసందర్భంగా విహెచ్‌పిఎస్, ఎంఆర్‌పిఎస్ నాయకులు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులైన వికలాంగులందరికీ రూ.6వేల పెన్షన్ ఇవ్వాలని కృష్ణమాదిగ మార్చి 9న గుంటూరు నగరంలోని నాగార్జున యూనివర్సిటీ బహిరంగ సభలో రూ.6వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారని,డిమాండ్‌కి అనుగుణంగానే వికలాంగులకు సీఎం చంద్రబాబు రూ.6వేల పెన్షన్ పెంచడం హర్షణీయమన్నారు. వికలాంగుల పెన్షన్లు పెంచే క్రమంలో కీలక పోరాటం చేసిన కృష్ణమాదిగకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏలూరుజిల్లా విహెచ్‌పిఎస్ అధ్యక్షులు మామిడిపల్లి నాగభూషణం, నాయకులు జ్యోతి, నక్కా రాము, ఉండ్రు బెంజిమెన్, ఎంఆర్పీఎస్ నాయకులు బయ్యారపు రాజేశ్వరరావు, నమ్మిన లక్ష్మీ కుమారి, నమ్మిన నాగార్జున, తాళ్లూరి నాగేంద్ర బాబు పాల్గొన్నారు



# మమ్మల్ని రెగ్యులర్ చేయండి

## - మాజీ ఎమ్మెల్యే వర్మకు వినతి

## పత్రం అందజేసిన వెలుగు టీచర్స్ ఫెడరేషన్



పిఠాపురం, మేజర్ న్యూస్ : మాకు ఇచ్చిన హామీ ప్రకారం మమ్మల్ని రెగ్యులర్ చేయాలని పిఠాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ వెలుగు టీచర్స్ ఫెడరేషన్ సభ్యులు మాజీ ఎమ్మెల్యే వర్మను కలిసి వినతి పత్రాన్ని అందచేసారు. 2018లో డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకారం సెలెక్ట్ అయిన అభ్యర్థులని రెగ్యులర్ చేయలేదని ఈ విషయాన్ని గతంలో చంద్రబాబుకి, యువగళం పాదయాత్ర లో లోకేష్ కు, వారాహి యాత్రలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి తెలపడం జరిగిందని వారు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక వారి సమస్యలు పరిష్కరిస్తామన్న హామీని నెరవేర్చే విధంగా మరోసారి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్ళాలని వర్మకి విజ్ఞప్తి చేసారు. గత వైకాపా ప్రభుత్వం మినిమం టైమ్స్ ఉద్యోగాలు ఇచ్చి రెగ్యులర్ ఇచ్చామని చెప్పుకొచ్చారని, వైకాపా ప్రభుత్వం తమని మోసం చేసిందని అన్నారు. తమని ఇప్పటికైనా రెగ్యులర్ ఉద్యోగాలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పిల్ల వెలుగు జ్యోతి, మాజీ జెడ్పిటిసి మడికి ప్రసాద్, అప్ప రాష్ట్ర అధ్యక్షులు పిల్లా చంద్రం, నాని,శ్రీను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.